
జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న కలెక్టర్ జి.సృజన, ఎస్పీ జి. కృష్ణకాంత్





ఘనంగా గణతంత్రం

జిల్లా వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. నగరంలోని జిల్లా పోలీసు కవాతు మైదానంలో కన్నుల పండువగా సాగాయి. 75వ భారత గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని కలెక్టర్ డాక్టర్ సృజన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ శకటాలు, స్టాల్స్ ఆకట్టుకున్నాయి. దేశభక్తిని పెంపొందించేలా విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చారు. అలాగే జిల్లాలోని వివిధ శాఖల అధికారులు తమ కార్యాలయాల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యా సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.

- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- ఆకట్టుకున్న శకటాలు, స్టాల్స్
- దేశభక్తిని చాటుతూ విద్యార్థుల ప్రదర్శనలు





మహనీయులే మనకు స్ఫూర్తి

- సమష్టి కృషితో జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుదాం
- కలెక్టర్ డాక్టర్ జి. సృజన
- ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు

కర్నూలు(కల్చరల్), జనవరి 26: దేశ ప్రగతికి పాటుపడిన మహనీయులే మనకు స్ఫూర్తిదాయకమని, వారి మార్గంలో, దేశభక్తి స్ఫూర్తితో ప్రజాసేవకు, రాష్ట్ర ప్రగతికి కృషి చేద్దామని కలెక్టర్ డాక్టర్ జి. సృజన అన్నారు. సమష్టి కృషితో జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుదామని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో 75వ భారత గణతంత్ర వేడుకలు శుక్రవారం కన్నుల పండువగా సాగాయి. నగరంలోని జిల్లా పోలీసు కవాతు మైదానంలో జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ డాక్టర్ జి. సృజన, జేసీ నారపురెడ్డి మౌర్య, ఎస్పీ కృష్ణకాంత్ పాల్గొన్నారు. ఉదయం 9 గంటలకు కలెక్టర్ డాక్టర్ జి. సృజన జాతీయ పతాకాన్ని ఎగురవేసి పతాక వందనం చేశారు. అనంతరం ఓపెన్‌టాప్ జీపులోకి ఎక్కి ఎస్పీ కృష్ణకాంత్‌తో కలిసి మైదానంలో పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన స్వాతంత్ర సమరయోధుల కుటుంబీకులను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో కలెక్టర్ డాక్టర్ జి. సృజన జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరించారు.

ఆకట్టుకున్న శకటాలు, స్టాల్స్..

కర్నూలు(న్యూసిటీ), జనవరి 26: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన శకటాలు ఆకట్టుకున్నాయి. సమగ్ర శిక్ష శాఖ రథం ప్రథమ బహుమతికి ఎంపిక కాగా వ్యవసాయ శాఖ శకటానికి ద్వితీయ బహుమతి, గృహ నిర్మాణ శాఖకు మూడో బహుమతి లభించింది. గణతంత్ర వేడుకల్లో భాగంగా జిల్లా పోలీసు కవాతు మైదానంలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి.

దేశభక్తిని చాటిచెప్పిన సాంస్కృతిక ప్రదర్శనలు

గణతంత్ర వేడుకల్లో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు దేశభక్తి గీతాలపై చేసిన నృత్యాలు ప్రత్యేకంగా నిలిచాయి. జాతీయతా భావనలు, దేశీయ సంస్కృతి, సంప్రదాయాలు, భిన్నత్వంలో ఏకత్వం, వసుధైక కుటుంబం, దేశభక్తుల త్యాగనిరతి తదితర అంశాలను జోడిస్తూ చిన్నారులు ప్రదర్శించిన నృత్య రూపకాలు ఆహూతులతో చప్పట్లు కొట్టించాయి. సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు చేసిన పాఠశాలల విద్యార్థులను, నిర్వాహకులను కలెక్టర్ జి. సృజన, జేసీ నారపురెడ్డి మౌర్య, ఎస్పీ కృష్ణకాంత్ అభినందించి, వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు.







ఆకట్టుకున్న శకటాలు


పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరిస్తున్న కలెక్టర్


హాజరైన అధికారులు, వారి కుటుంబ సభ్యులు



లోకాయుక్తలో..


పోలీసుల గౌరవ వందనం


జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి



విద్యార్థుల ప్రదర్శనలు






స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులకు అభివాదం

వైసీపీలో రివర్స్ పాలిటిక్స్..?

- రీ సర్వే పేరుతో రాజకీయం
- ఎమ్మిగనూరులో మాచాని స్థానంలో బుట్టా
- కర్నూలు ఎంపీగా గుమ్మనూరుకు చెక్
- మేయర్ బీవై రామయ్యకు చాన్స్..?


సీఎం జగన్‌ను కలిసిన బుట్టా రేణుక, ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి తదితరులు

కర్నూలు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): జగన్ పాలన రివర్స్.. అభివృద్ధి పనుల టెండరింగ్‌లో రివర్స్.. ఇప్పుడు టికెట్ల కేటాయింపులోనూ రివర్స్.. ఇలా సీఎం జగన్ మోహన్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలన్నీ గందరగోళంగానే ఉంటున్నాయి. సొంత పార్టీలో అభ్యర్థుల ఎంపికలోనూ ఇదే తంతు కొనసాగుతోంది. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మెజార్టీ ఎమ్మెల్యేలు గెలవలేరంటూ వారి స్థానంలో కొత్త ఇన్‌చార్జిలను వైసీపీ నియమిస్తూ వస్తోంది. నెల రోజులు కాకుండానే రీ సర్వే పేరిట వాళ్లు గెలవలేరు అంటూ చెక్‌పెట్టి.. కొత్తగా మరొకరికి అవకాశం ఇస్తున్నారు. దీంతో వైసీపీలో రివర్స్ పాలిటిక్స్ మొదలయ్యాయి. మొత్తంమీద వైసీపీ 'రివర్స్ రాజకీయం'తో ఆ పార్టీ కేడర్ అయోమయానికి గురవుతోంది.

మాచానికి చెక్... బుట్టాకు చాన్స్:

ఎమ్మిగనూరు వైసీపీ అభ్యర్థి ఎంపికలో మలుపులు తిరుగుతున్నాయి. ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డికి వయోభారం.. ఆయన కొడుకు ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల్లో గెలవలేరనే సర్వేల ఆధారంగా కొత్త అభ్యర్థి ఎంపికకు సీఎం జగన్ సై అన్నారు. ఎమ్మెల్యే ఎర్రకోట గట్టిగా ప్రయత్నాలు చేసినా ఆయనకు చెక్ పెట్టారు. చివరకు ఆయన సూచించిన మాచాని వెంకటేష్‌ను అభ్యర్థిగా ప్రకటించారు. ఎమ్మెల్యేతో కలిసి వెంకటేష్ గ్రామాలకు వెళ్లి తనను గెలిపించాలంటూ ప్రచారం కూడా చేశారు. ఇంతలోనే ఆయన అభ్యర్థిత్వాన్ని వైసీపీ రివర్స్ తీసుకుంది. ఆయన స్థానంలో మాజీ ఎంపీ బుట్టా రేణుకను దాదాపు ఖరారు చేశా రు. ఎట్టకేలకు ఎమ్మెల్యే ఎర్రకోట సైతం ఆమో దించారు. మూడు రోజులుగా విజయవాడ కేంద్రంగా సాగిన చర్చల ఫలితంగా ఎమ్మెల్యే ఎర్రకోట బుట్టా రేణుకకే జై కొట్టారు. శుక్రవా రం ఎమ్మెల్యే ఎర్రకోట, మాజీ ఎంపీ బుట్టా రేణుకా ఇద్దరూ కూడా సీఎం జగన్‌ను కలిశారు. ఒకే వేదికపై ఎర్రకోట, బుట్టాలు కలవడం ఇదే ప్రథమం. అయితే మాచాని వెంకటేష్‌ను ఎంపిక చేసి ఆ వెంటనే రివర్స్ తీసుకోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మిగనూరు లో స్థానికేతరుడైన చేనేత వర్గానికి చెందిన వెంకటేష్ ను బలవంతంగా అభ్యర్థిగా ఎంపిక చేసి.. ఆ వెంటనే అదే సామాజిక వర్గానికి చెందిన నాన్‌లోకల్ బుట్టా రేణుకను ఎంపిక చేయడంపై నియోజకవర్గంలో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

గుమ్మనూరుకు చెక్ పెట్టినట్లేనా..?

జిల్లాలో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన మంత్రి గుమ్మనూరు జయరాం వైసీపీకి దూరమైనట్లేనా..? సీఎం జగన్ ఆయనకు చెక్‌పెట్టినట్లేనా..? జిల్లాలో ఇదే ప్రస్తుత హాట్‌హాట్‌గా జరుగుతున్న ప్రచారం. ఆలూరు నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గుమ్మనూరు జయరాంకు సీఎం జగన్ తన మంత్రి వర్గంలో రెండు పర్యాయాలు మంత్రి పదవిని కట్టబెట్టారు. ఎన్నికలు వచ్చే సమయానికి ఐప్యాక్ సర్వే నివేదికలు పరిశీలిస్తే ఆలూరులో గెలవలేవు కర్నూలు ఎంపీగా పోటీ చేయాలంటూ సీఎం జగన్ సూచించారు. ఆలూరు స్థానం మంత్రి జయరాంకు వ్యతిరేక వర్గమైన చిప్పగిరి జడ్పీటీసీ సభ్యుడు బి.విరుపాక్షికి కేటాయిస్తూ వైసీపీ ప్రకటించింది. కర్నూలు ఎంపీ అభ్యర్థిగా గుమ్మనూరు జయరాంకు అవకాశం ఇచ్చి జాబితాను అధికారికంగా ప్రకటించారు. ఆ రోజు నుంచి మంత్రి గుమ్మనూరు వైసీపీ కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. టీడీపీ లేదా కాంగ్రెస్‌లో చేరుతారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. తన రాజకీయ విరోధి విరుపాక్షికి ఆలూరు టికెట్ ఇవ్వడం మంత్రి గుమ్మనూరు వర్గం జీర్ణించుకోలేకపోతోంది. ఎమ్మెల్యే అభ్యర్థిగా విరుపాక్షిని ఎంపిక చేసినా నామినేషన్ వేసే సమయానికి కూడా అభ్యర్థి మారే అవకాశాలు ఉన్నాయంటూ జయరాం ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా గుమ్మనూరుకు ఎంపీ టికెట్ కూడా ఇవ్వకుండా వైసీపీ చెక్‌పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. గుమ్మనూరు స్థానంలో కర్నూలు మేయర్ బీవై రామయ్యను ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు వైసీపీలో ప్రధానంగా చర్చ జరుగుతోంది. ఒకట్రెండు రోజుల్లో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంటుందన్నారు. అదే క్రమంలో కోడుమూరు ఇన్‌చార్జిగా ఎంపిక చేసిన డాక్టర్ సతీష్‌ను కూడా మార్చే అవకాశాలు ఉన్నాయని వైసీపీలో చర్చ జరుగుతోంది.

ఓటమి భయంతోనే ఆ మాటలు : బీటీ

కర్నూలు(అర్బన్), జనవరి 26: ఓటమి భయంతోనే జగన్ అస్త్ర సన్యాసం చేయడానికి సిద్ధమయ్యారని ఎమ్మెల్సీ జిల్లా టీడీపీ అధ్యక్షుడు బీటీ నాయుడు అన్నారు. శుక్రవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం జగన్‌రెడ్డి ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను గ్రహించి సంతోషంగా దిగిపోతానని చెబుతున్నారని అన్నారు. 2021లో వెంట్రుక కూడా పీకలేరన్న జగన్.. 2022లో తననే నమ్మండని అన్నారని, 2023లో మిమ్మల్నే నమ్ముకున్నా అని చెప్పారని, ఇప్పుడేమో 2024లో హ్యాపీగా దిగిపోతానంటున్నారని అన్నారు. మొదట్లో బీరాలు పలికారని, ఇప్పుడు ఏమయ్యాయని ప్రశ్నించారు. జగన్ దిక్కుమాలిన పాలనపై ప్రజల్లో వస్తున్న తిరుగుబాటును ఊహించి తప్పుకుంటున్నానని చెబుతున్నారని తెలిపారు. ఐదేళ్లుగా ప్రజా సమస్యలను విస్మరించి రూ.4 లక్షల కోట్ల మేరక ప్రజా వనరులను దోచేశారని విమర్శించారు.. ఈ రోజుకు అప్పు పుట్టకుంటే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దీని స్థితికి వ్యవస్థను దిగజార్చారని మండిపడ్డారు.

42 మంది ఎంపీడీవోల బదిలీ

కర్నూలుకు 23 మంది..

కర్నూలు(న్యూసిటీ), జనవరి 26: ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి 42 మంది ఎంపీడీవోలను ఇతర జిల్లాలకు బదిలీ చేస్తూ పంచాయతీరాజ్ కమిషనర్ ఎ.సూర్యకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా నుంచి 35 మందిని అనంతపురం, ఏడుగురిని కడప జిల్లాకు బదిలీ చేశారు. ఇతర జిల్లాల నుంచి 23 మంది ఎంపీడీవోలను ఇక్కడికి బదిలీ చేశారు. మూడేళ్లు ఒకే జిల్లాలో సర్వీసు పూర్తయిన వారితోపాటు సొంత జిల్లాలో వారిని ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.


ప్రశంసాపత్రం అందుకుంటున్న జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలు

నంద్యాల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి)/ కర్నూలు: గణతంత్ర వేడుకల్లో భాగంగా కర్నూలు, నంద్యాల జిల్లాల పరిధిలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి మంగళవారం సేవా పురస్కారాల ప్రదానోత్సవం పండుగలా సాగింది. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరును కనబరచిన వారికి పురస్కారాలు అందజేయడం ఆనవాయితీ. అందులో భాగంగా ఈసారి పురస్కారాలకు వందల సంఖ్యలో ఎంపిక చేశారు. కర్నూలులో జిల్లా కలెక్టర్ జి.సృజన, ఎస్పీ జి. కృష్ణకాంత్, నంద్యాలలో కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్, ఎస్పీ రఘువీర్ రెడ్డిలు పురస్కారాలను అందజేశారు.


ప్రశంసా పత్రం అందుకుంటున్న డీఆర్వో పుల్లయ్య

కర్నూలు జిల్లా...



రామగిడ్డయ్య డీఎంహెచ్‌వో | జేడీ వరలక్ష్మి వ్యవసాయ శాఖ | వెంకటలక్ష్మి ఐసీడీఎస్ పీడీ | భార్గవ్ తేజ కమిషనర్ | మధుసూదన్ రావు డీఆర్వో | హరిప్రసాద్ ఆర్డీవో | రామలక్ష్మి పత్తికొండ ఆర్డీవో | రాయిస్ ఫాతిమా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమాధికారి

నాసర రెడ్డి జడ్పీ సీఈవో | మునికన్నన్ భూసర్వే రికార్డు అధికారి | రామచంద్రయ్య డీటీవో | హిమప్రభాకర్ సీపీవో రాజు | పర్వీన్ జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి | నాగరాజు నాయుడు డీపీవో | విజయ టూరిజం అధికారి | శ్రీనాథ్ డీఆర్వో ఏవో

మురళి ఎన్నికల సూపరింటెండెంట్ | గిరి కుమార్ రెడ్డి డీటీ | రంగమ్మ జిల్లా సైన్స్ అధికారి | శ్యామూల్ పాల్ డీఈవో ఏడీ | కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత | సిద్దలింగమూర్తి హౌసింగ్ పీడీ | రమణ సెట్కూరు సీఈవో | కళ్యాణి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్

రామాంజనేయులు కోఆపరేటివ్ సీఈవో | శ్రీనివాస కుమార్ పోలీసు శాఖ | నాగేశ్వరరావు ఎక్సైజ్ అధికారి | నాగశివలీల మెప్మా పీడీ | నాగేశ్వరరావు ఆర్‌డబ్ల్యూ ఎస్ఎస్ఈ | సోమశేఖర్ రెడ్డి పరిశ్రమల శాఖ జీఎం | రాము కలెక్టరేట్ సిబ్బంది | వెంకోబ రెవెన్యూ సిబ్బంది

రాజేశ్వరి తహసీల్దార్, కృష్ణగిరి | రామలక్ష్మి డీటీ, కృష్ణగిరి | కే.విజయశేఖర్ కర్నూలు డీఎస్పీ | శ్రీనివాసరెడ్డి పత్తికొండ డీఎస్పీ | బసవశేఖర్ జడ్పీ ఏవో | హుశేన్‌బాషా ట్రాఫిక్ ఆర్ఎస్ఐ | నాగరాజు, పోలీసు శాఖ | చిన్న రాముడు, కేఎంసీ మేనేజర్

రాజు కేఎంసీ ఆర్ఐ | అనిల్ కుమార్, శానిటరీ ఎస్ఐ | షబ్బీర్ డీపీఆర్వో సిబ్బంది | శివనారాయణ్ శర్మ ఆదోని సబ్ కలెక్టర్ | దేవకాంత్ డీపీఆర్వో సిబ్బంది | ప్రీతం రెడ్డి, సీఐ, నంద్యాల | నరసింహులు, సీఐ, నంద్యాల | వెంకటేశ్వర్లు, సీఐ, నంద్యాల

నంద్యాల జిల్లా...



శ్రీనివాసులు, తహసీల్దారు, నంద్యాల. | శ్రీధర్‌రెడ్డి, పీడీ, డీఆర్‌డీఏ | శ్రీనివాసులు, ఆర్డీఓ | డి.వెంకటదాసు, అసిస్టెంట్ కమిషనరు | రమేశ్‌బాబు, కమిషనర్ ఆళ్లగడ్డ. | పి.సందీప్‌కుమార్, ట్రైపిస్ట్ | అమర్నాథ్‌రెడ్డి, వైద్యాధికారి, రుద్రవరం | శ్రీనివాసులు, ఎంపీడీఓ, డోన్

జి అశోక్, ఎస్ఐ, పాములపాడు. | వెంకటేశ్వర్లు, ఏఈ, పగిడ్యాల | నాగేంద్రుడు, ఈవోఆర్‌డీ, శిరివెళ్ల. | ప్రసాద్‌రెడ్డి, విద్యుత్‌శాఖ | శివరాములయ్య, ఎంపీడీఓ | రామేశ్వరరెడ్డి, ఈసీ, మహానంది | అబ్దుల్ ఖలీఖ్, ఈఓఆర్‌డీ | రామాచారి, కానిస్టేబుల్

విజయ్‌కుమార్, ఎస్ఐ, జలదుర్గం | సుధాకర్‌రెడ్డి, సీఐ, ప్యాపిలి | సురేశ్ కానిస్టేబుల్, వెలుగోడు. | అమానుల్లా, ఎంపీడీఓ | కే.మదావిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ | సుధాకర్‌రెడ్డి, డీఈఓ | లక్ష్మీదేవి, జిల్లా ఖజానా అధికారి | టి.శ్రీనివాసులు, డీపీటీఓ

జఫ్రుల్లా, డీసీహెచ్‌ఎస్ | మనోహర్, ఎస్ఈ, ఆర్‌డబ్ల్యూఎస్ | శ్రీధర్‌రెడ్డి, ఎస్ఈ, ఆర్అండ్‌బీ | నరసింహారావు, సూపరింటెండెంట్ | ఆదినారాయణ, సూపరింటెండెంట్ | శుభాకర్, తహసీల్దార్ | సీరాజుద్దీన్, ఏఓ, ఆత్మకూరు

నిఖిల్, సీసీ, డీఆర్వో | అక్బర్, డ్రైవర్, డీఆర్వో | నాగభూషణం, సీఐ, ఆత్మకూరు. | ఉమామహేశ్వరరెడ్డి, ఏఈ, ఆత్మకూరు. | అనురాధ, సివిల్ సర్జన్, డోన్. | సుజాత, గైనకాలజిస్ట్, ఆళ్లగడ్డ. | లలిత, సివిల్ సర్జన్, బనగానపల్లె.

సాగరిక, గైనకాలజిస్ట్, బేతంచర్ల. | నరసింహులు, ఎస్ఐ, ఆళ్లగడ్డ | వెంకటరాముడు, ఏఎస్పీ | :సందీప్, ఎస్పీ డీఎస్పీ | మారుతీరావు, డీఎస్పీ | సూర్యమౌళి, ఎస్బీ సీఐ | హరినాథరెడ్డి, ఎస్బీ ఎస్ఐ

బీసీల నిధులు దారి మళ్లించారు

కర్నూలు నియోజకవర్గ ఇన్‌చార్జి టీజీ భరత్


బీసీ సదస్సులో మాట్లాడుతున్న టీజీ భరత్

కర్నూలు(అర్బన్), జనవరి 26: ఈ ఐదేళ్లలో బీసీలకు చెందిన రూ.75 వేల కోట్లను వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిందని కర్నూలు టీడీపీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని రాంబొట్ల దేవాలయం వద్ద నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో జయహో బీసీ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు సరైన గౌరవం, గుర్తింపు తెలుగు దేశం పార్టీ ఇచ్చిందన్నారు. ఈ ప్రభుత్వంలో పేరుకే 56 కార్పొరేషన్లు ఉన్నాయని, నిధులు మాత్రం ఏమి లేవన్నారు. అప్పట్లో కార్పొరేషన్ చైర్మన్లకు ప్రత్యేక విలువ ఉండేదన్నారు. ఇప్పుడు పదవులు ఉన్నా.. పవర్ లేకుండా పోయిందన్నారు. ఇక కర్నూలులో 80 వేల ఓటు బ్యాంక్ బీసీలకు ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో అందరూ ఏకం కావాలన్నారు. భవిష్యత్‌లో కర్నూలు రెండు అసెంబ్లీ నియోజకవర్గాలుగా ఏర్పడితే ఒక సీటు బీసీలకు ఇచ్చేలా ఐక్యత చాటాలని సూచించారు. మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప మాట్లాడుతూ టీడీపీలో బీసీలకు సముచిత గౌరవం దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జనసేన నేత అర్షద్, నాగరాజు యాదవ్, పరిశీలకులు శ్రీనివాసమూర్తి, బీసీ సెల్ అధ్యక్షులు సత్రం రామక్రిష్ణ, కార్పొరేటర్లు విజయకుమారి, పరమేష్, శివరాజు, నాయకులు సుభాస్, రాజుయాదవ్, సంజీవ లక్ష్మి, ముంతాజ్ బేగం, తిరుపాల్‌బాబు, మహేష్‌గౌడ్, అమర్నాథ్ గౌడ్, నందిమదు, నాగేశ్వరి, సుబ్బారావు పాల్గొన్నారు.

రైతు సంక్షేమంతోనే సహకార బ్యాంకు మనుగడ

డీసీసీబీ చైర్‌పర్సన్ విజయ మనోహరి

కర్నూలు(అగ్రికల్చర్), జనవరి 26 : అందరికీ అన్నం పెట్టే రైతన్న బాగుంటేనే సహకార కేంద్ర బ్యాంకు మనుగడ సాగిస్తుందని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్‌పర్సన్ విజయ మనోహరి అన్నారు. శుక్రవారం కర్నూలు నగరంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రాంగణంలో ఆమె రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈవో రామాంజనేయులు, డీజీఎంలు ఉమామహేశ్వరరెడ్డి, శివకుమార్, నాగిరెడ్డి, జీఎం శివలీల పాల్గొన్నారు.


జాతీయ జెండాను ఎగురవేస్తున్న చైర్‌పర్సన్

జూనియర్ సివిల్ జడ్జిలుగా ఇద్దరు ఎంపిక


బి.జశ్వంతి యాదవ్


ఎస్.నమ్రత

కర్నూలు(లీగల్), జనవరి 26: నగరానికి చెందిన ఇద్దరు మహిళా న్యాయవాదులు జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎంపికయ్యారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బి.మురళిమోహన్ యాదవ్ కుమార్తె బి.జశ్వంతి యాదవ్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. గత ఏడాది విడుదలైన జేసీజే పోటీ పరీక్షల్లో ఆమె ఉత్తీర్ణులయ్యారు. ఈమె గత ఏడాదిగా స్థానిక సీనియర్ న్యాయవాది ఏ.శివరామయ్య వద్ద జూనియర్‌గా పని చేశారు. ఈమె ఎంపికపై బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగభూషణం నాయుడు, ప్రధాన కార్యదర్శి చక్రపాణి, పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే స్థానిక నరసింహారెడ్డినగర్‌కు చెందిన ఎస్.నమ్రత కూడా జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. ఈమె విశాఖపట్నంలోని నేషనల్ లా యూనివర్సిటీలో 2022లో లాకోర్సు పూర్తి చేశారు. ఈమె ఎంపికపై వీరశైవ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ ఎస్వీ శివరాజ్, అధ్యక్షుడు మల్లికార్జునప్ప, కార్యదర్శి చంద్రశేఖరప్పలు హర్షం వ్యక్తం చేశారు.

వైసీపీకి ఏడు సీట్లు కూడా రావు

మాజీ మంత్రి భూమా అఖిలప్రియ


రాకదలిరా బహిరంగవేదక ఏర్పాటుకు పూజాకార్యక్రమాలు చేస్తున్న కేఈ శ్యాంబాబు


సభా స్థలాన్ని పరిశీలిస్తున్న కేఈ ప్రభాకర్, శ్యాంబాబు తదితరులు

పత్తికొండ, జనవరి 26 : వైసీపీకి వచ్చే ఎన్నికల్లో ఏడు సీట్లు కూడా రావని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. ఈ నెల 28న పత్తికొండలో జరగనున్న చంద్రబాబు రా.. కదలిరా కార్యక్రమం ఏర్పాట్లు, హెలిప్యాడ్‌ను శుక్రవారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడారు. పత్తికొండలో చంద్రబాబు చేపట్టనున్న బహిరంగ సభను లక్ష మందితో నిర్వహించనున్నామని తెలిపారు. 70 రోజులలో జగన్ పాలనకు అంతం తప్పదన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. వైసీపీ తరపున ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని, మరో పది రోజుల్లో ఎమ్మెల్యేలు కూడా పోటీకి దూరంగా పారిపోయే పరిస్థితుల ఉన్నాయని తెలిపారు. పార్టీలో పరిస్థితి ఇలాఉంటే ఎంపీగా పోటీ చేయాలంటే రూ.100 కోట్లు, ఎమ్మెల్యేగా పోటీ చేయాలంటే రూ.30 కోట్లతో రావాలని జగన్ రాజకీయ వ్యాపారం చేయడం దారుణమన్నారు. మరోసారి మోసం చేసేందుకు దొంగల ముఠా ప్రజల ముందుకు రానుందని, అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

పూజా కార్యక్రమాలతో బహిరంగ సభ వేదిక పనులు

చంద్రబాబు నాయుడు రా.. కదలిరా బహిరంగ సభ వేదిక ఏర్పాటు పనులకు నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ శ్యాంబాబు శుక్రవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడు, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, దీపక్‌రెడ్డి, ఆకెపోగు ప్రభాకర్‌లు పరిశీలించారు. రాత్రి వరకు అక్కడే ఉండి పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడు, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, టీడీపీ రాష్ట్ర నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బత్తిన వెంకట్రాముడు, ప్రమోద్‌కుమార్‌రెడ్డి, వలసల రామక్రిష్ణ, సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యానికి జగన్ తూట్లు

శ్రీసత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు పార్థసారథి

ఎమ్మిగనూరు, జనవరి 26: గ్రామ స్వరాజ్యానికి సీఎం జగన్ తూట్లు పొడిశారని శ్రీసత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు బీకే పార్థసారథి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగున్నరేళ్లలో వ్యవస్థలన్నింటినీ నాశనం చేశారని విమర్శించారు. గ్రామాల్లో కనీసం తాగు నీరు, పారిశుధ్యం పనులకు నిధులు లేని పరిస్థితి దాపురించిందన్నారు. గ్రామాలకు కేంద్రం మంజూరు చేసిన నిధులను దారిమళ్లించి జగన్ తన పథకాలకు వాడుకున్నారని విమర్శించారు. వ్యవస్థలను ఐదు భాగాలుగా విభజించి జగన్ తన ముఖ్య అనుచరులైన ఐదుగురు రెడ్లకు కట్టబెట్టారని, దీంతో మిగతా రెడ్లంతా బాధ పడుతన్నారన్నారు. ఎన్నికలు వస్తున్నందునే బీసీ జపం చేస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 28న పత్తికొండలో నిర్వహిస్తున్న చంద్రబాబు విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి అవినీతి తిమింగళమని మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి ధ్వజమెత్తారు. గంగిరెడ్డిపై విజిలెన్స్ విచారణ చేసి అవినీతి చిట్టాను బయటపెట్టాని డిమాండ్ చేశారు.


మాట్లాడుతున్న పార్థసారథి


జాతీయ పతాకానికి వందనం



ఆంధ్రజ్యోతి కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

కర్నూలు రూరల్, జనవరి 26 : ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఆకుల లక్ష్మణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎడిషన్ ఇన్‌చార్జి చల్లా నవీన్ కుమార్ నాయుడు, ఏసీఎం సోమశంకర్ రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/ క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

ఇండస్ట్రియల్ జోన్‌లో ఒక పరిశ్రమ రాలేదు

టీడీపీ కర్నూలు ఇన్‌చార్జి టీజీ భరత్


టీడీపీలో చేరిన వారితో టీజీ భరత్

కర్నూలు(అర్బన్), జనవరి 26: చంద్రబాబు హయాంలో ఇండస్ట్రియల్ జోన్ ఏర్పాటు చేశారని, వైసీపీ ప్రభుత్వంలో ఒక కంపెనీ కూడా రాలేదని టీడీపీ కర్నూలు ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని మౌర్యఇన్‌లో 46, 47 వార్డులకు చెందిన యువత టీజీ భరత్, జనసేన నాయకుడు అర్షద్ సమక్షంలో టీడీపీలో చేరింది. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ టీడీపీ, జనసేన ప్రభుత్వంలోనే ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. టీడీపీలో చేరిన వారిలో అబ్దుల్ రహమాన్, సాగర్, చిన్న, శివ, చంద్రశేఖర్, రంగా, నరేంద్ర, నాగరాజు యాదవ్, దేవా, సురేంద్ర, రాజ్ కుమార్, పరుశురామ్, కిరణ్ ఉన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు: గౌరు చరిత


ప్రజలతో మాట్లాడుతున్న గౌరు చరిత

కల్లూరు, జనవరి 26: చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని టీడీపీ పాణ్యం ఇన్‌చార్జి గౌరుచరిత అన్నారు. శుక్రవారం పెద్దటేకూరు, దొడ్డిపాడులో చేపట్టిన బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా ఆమె కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని టీడీపీ మ్యాని ఫేస్టోను వివరించారు. ఈసందర్భంగా గౌరు చరిత మాట్లాడుతూ ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడన్నారు. . కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ యాగంటయ్య, మనో హర్, సర్పంచు పద్మావతమ్మ, చాకలి వెంకటేశ్వర్లు, సాయితరుణ్, వెంకటప్ప, మోహన్, దొడ్డిపాడు మహబూబ్‌బాషా, ధనుంజయ, ఖాజా, సయ్యద్ ఖాసిం పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ నాయకుడి జన్మదినం


నాగేంద్రకు కేక్ తినిపిస్తున్న ఆకెపోగు

కర్నూలు(అర్బన్), జనవరి 26: తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. శుక్రవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో కోడుమూడు ఇన్‌చార్జి ఆకెపోగు ప్రభాకర్, పార్లమెంట్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి ఎల్‌వీ ప్రసాద్, తెలుగు యువత ఉపాధ్యక్షులు పేరపోగు రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు అబ్బాస్, భరత్, శివ శంకర్ నాయుడు, నవీన్ చౌదరీ, సైనందన్, సీమ క్రిష్ణ, సురేంద్రగౌడ్, నిఖిల్ పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో ముగ్గురు అధికారుల బదిలీ

కర్నూలు(న్యూసిటీ), జనవరి 26: నగర పాలక సంస్థలో పని చేస్తున్న ముగ్గురు అధికారులను బదిలీ చేస్తూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్‌ను గుంటూరు అడిషనల్ కమిషనర్‌గా, డిప్యూటీ కమిషనర్ ఎస్‌వీ సుబ్బారెడ్డిని విను కొండ కమిషనర్‌గా, సెక్రటరీ షేక్‌మాలిక్ బాషాను రాయదుర్గం కమిషనర్‌గా బదిలీ చేశారు. అయితే నగర పాలక సంస్థలో శానిటరీ సూపర్‌వైజర్‌గా విధు లు నిర్వహిస్తున్న నాగరాజుకు సెక్రటరీగా పూర్తి బాధ్యతలు అప్పగించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే అడిషనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ల పోస్టుకు ఎవ్వరిని కేటాయించలేదు.

పింఛన్ రూ.6 వేలు ఇవ్వాలి

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 26: విభిన్న ప్రతిభావంతులకు రూ.6వేలు పింఛన్ ఇవ్వాలని వికలాంగుల సంక్షేమ సంఘం జేఏసీ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎల్లప్ప, అధ్యక్షుడు నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం విభిన్న ప్రతిభావంతులు నేషనల్ హైవే-44ను దిగ్బంధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ కార్పొరేషన్‌కు రూ.5వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ సభ్యులు బజారి, గోపాల్, నాగమద్దమ్మ, వెంక టేశ్వర్లు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కర్నూలు(కల్చరల్), జనవరి 26: నగరంలోని కళావాహిని సాంస్కృతిక, సాహితీ సంస్థ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను, రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి ఆవిష్కరించారు. శుక్రవారం నగరంలోని ఆయన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళా వాహిని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.మనోహర్‌బాబు, కళాకారులు దస్తగిరి, ఆనందరావు, భాస్కర్ యాదవ్, సుబ్బారావు, హార్మోనిస్టు ధనంజయ, శ్రీధర్, ఆర్ కృష్ణ పాల్గొన్నారు.

అవార్డులు అందుకున్న అధికారులు


కలెక్టర్, ఎస్పీ నుంచి అవార్డులు అందుకుంటున్న షేక్ షమీనా, వెంకటసుబ్బయ్య

కర్నూలు, జనవరి 26: కర్నూలు జిల్లా జైలులో వార్డర్‌గా విధులు నిర్వహిస్తున్న కేజీ వెంకటసుబ్బయ్య, కర్నూలు నగరంలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న షేక్ షమీనాలు ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు. ఈ మేరకు వారు కర్నూలులో జరిగిన 75వ గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ జి.సృజన, ఎస్పీ జి.కృష్ణకాంత్‌ల నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.


అవార్డు అందుకుంటున్న డీఈఈ

కర్నూలు అగ్రికల్చర్: మార్కెటింగ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్బారెడ్డికి నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

చంద్రబాబు సభను జయప్రదం చేయండి

గూడూరు, జనవరి 26: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈనెల 28న పత్తికొండలో రా కదిలిరా సభలో టీడీపీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని టీడీపీ పరిశీలకుడు నరసింహారావు, మండల టీడీపీ అధ్యక్షుడు ఎల్ సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం గూడూరు మండలం గుడిపాడులో టీడీపీ నాయకులు సమావేశానికి టీడీపీ పరిశీలకుడు నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.






రాయలసీమ యూనివర్సిటీలో జెండాను ఎగుర వేస్తున్న ఉపకులపతి, ఉర్దూ యూనివర్సిటీలో.. వినియోగదారుల కమిషన్ కార్యాలయంలో.. ఐఐఐటీడీఎంలో.. మున్సిపల్ కార్యాలయంలో..

ఘనంగా గణతంత్ర వేడుకలు

కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలో 75వ గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. అధికారులు, నాయకులు జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. వక్తలు బ్రిటీష్ పాలకులను తరిమి కొట్టిన త్యాగధనుల జీవితాలను కొనియాడారు.

కర్నూలు(లీగల్), జనవరి 26: రాష్ట్ర లోకాయుక్త కార్యాలయంలో 75వ గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. లోకాయుక్త రిజిస్ట్రర్ టి.వెంకటేశ్వరరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. డైరెక్టర్ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ నరసింహారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ లీగల్ మురళీమోహన్ రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ పోలయ్య పాల్గొన్నారు.

● జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎస్.శ్రీనివాసరావు సహచర న్యాయాధికారులతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జిలు శ్రీనివాస కుమార్, పాండురంగారెడ్డి, జి.భూపాల్ రెడ్డి, సునీత, సబ్ జడ్జిలు మల్లీశ్వరి, సీహెచ్ వెంకట నాగశ్రీనివాసరావు, దివాకర్, జూనియర్ సివిల్ జడ్జిలు జ్యోష్ణదేవి, కళ్యాణి, వందన, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగభూషణం నాయుడు పాల్గొన్నారు.

● జిల్లా వినియోగదారుల కమిషన్‌లో చైర్మన్ కరణం కిషోర్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కమిషన్ సభ్యులు ఎన్.నారాయణరెడ్డి, నజీమా కౌసర్ పాల్గొన్నారు.

● ప్రసూన న్యాయ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.ఎం.శివాజీరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

కర్నూలు(న్యూసిటీ): జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ సీఈవో జి.నాసరరెడ్డి జెండాను ఆవిష్కరించారు. జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, చైర్మన్ సీసీ అశ్వినికుమార్ పాల్గొన్నారు.

● నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ భార్గవతేజ జెండాను ఆవిస్కరించారు. డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, ఎస్ఈ డి.వేణుగోపాల్ పాల్గొన్నారు.

● కార్మిక శాఖ కార్యాలయంలో ఉపకమిషనర్ వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరించారు.

● బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ జి.రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● కృష్ణానగర్‌లోని విశ్రాంత సీనియర్ సిటిజన్స్ సర్వీస్ సెంటర్‌లో అధ్యక్షుడు జే.విశ్వేశ్వరయ్య ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు.

● సీపీఎం, సీపీఐ, ఐద్వా, డీవైఎఫ్ఐ, ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కర్నూలు(అర్బన్): జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులు కే.బాబురావు జెండా ఎగుర వేశారు. పీసీసీ ఉపాధ్యక్షుడు ఎం.సుధాకర్‌బాబు, మాజీ మంత్రి మారెప్ప పాల్గొన్నారు.

● రాయలసీమ యూనివర్సిటీలో ఉపకులపతి సుధీర్ ప్రేమ్‌కుమార్ జెండాను ఎగురవేశారు. రిజిస్ట్రార్ వెంకట సుందరానంద పుచ్చా, రెక్టార్ సీవీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

● డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో ఉపకులపతి ఫజలూర్ రహమాన్ జెండాను ఎగుర వేశారు. రిజిస్ట్రార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

● శ్రీనివాసనగర్‌లో బేడ, బుడగ, జంగాల గుడారాల వద్ద అధ్యక్షుడు తూర్పాటి మనోహర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగుర వేశారు.

కర్నూలు(ఎడ్యుకేషన్): స్థానిక రవీంద్ర విద్యాసంస్థల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల వ్యవస్థాపకుడు జి.పుల్లయ్య జెండాను ఎగురవేశారు.

● సాయిసుబ్బయ్య రవీంద్ర పాఠశాలలో కరస్పాండెంట్ పీబీవీ సుబ్బయ్య జెండాను ఆవిష్కరించారు.

● బీ.క్యాంపు వృత్తి విద్య జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ జెండాను ఎగురవేశారు.

● జగన్నాథగట్టుపై ఉన్న ఐఐఐటీడీఎం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను డైరెక్టర్ జీవీఎం సోమయాజులు ఆవిష్కరించారు.

● ఏ.క్యాంపు మైషర్ పార్మశీ కళాశాలలో డా.సతీష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● కల్లూరు మండలం బొల్లవరం ఎంఆర్ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీధర్‌బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ మంగమ్మ, కమిటీ చైర్మన్ మహేష్ పాల్గొన్నారు.

● ఎస్ఏపీ క్యాంపు కట్టమంచి రామలింగారెడ్డి స్మారక నగర పాలక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి, కమిటీ చైర్మన్ ఎస్.మాబాషాలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● బుధవారపేటలోని బీజేపీ కార్యాలయం ప్రాంగణంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు యోగానందచౌదరి, రాఘవేంద్ర జెండాను ఆవిష్కరించారు.

● కేశవరెడ్డి విద్యాసంస్థల అన్ని ప్రాంగణాల్లో గణతంత్ర వేడుకలను నిర్వహించారు. విద్యాసంస్థల వ్యవస్థాపకుడు కేశవరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● వెంకట్రాదినగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ షమీనాబాను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కర్నూలు(కల్చరల్): జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాల యంలో జిల్లా అధ్యక్షుడు మద్దూరు సుభాష్‌చంద్రబోస్ జెండాను ఆవిష్క రించారు.

● కొత్తపేటలోని స్వాతంత్ర్య సమరయోధుడు, దివంగత సండేల్ నారాయణ రావు స్వగృహం వద్ద గురువారం ఆయన కుమారులు నరేంద్ర ప్రసాద్, చంద్రశేఖర్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● బీజేపీ కార్యాలయం, స్టాంటన్‌పురంలలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర జాతీయ జెండాను ఎగురవేశారు.

● విజ్ఞాన పీఠం అరక్షిత శిశుమందిర్‌లో వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి జెండాను ఆవిష్కరించారు.

● సి.క్యాంపులోగల టీజీవీ కళాక్షేత్రంలో అధ్యక్షుడు పత్తి ఓబులయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● బీ.క్యాంపులోగల ఏపీ ట్రైబల్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల్లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు విజయకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

● కల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ టీవీ రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● నగరంలోని దేవదాయ ధర్మాదాయ శాఖ జిల్లా కార్యాలయంలో ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ రామాంజనేయులు జెండాను ఆవిష్కరించారు.

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. సూపరింటెండెంట్ వి.వెంకటరంగారెడ్డి మాట్లాడుతూ ఈనెల 28న స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రిని, బర్న్ వార్డు కేఎంసీలో ఎగ్జామ్ హాల్‌ను మంత్రులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ పి.సుధాకర్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ ప్రభాకర్ రెడ్డి, సీఎస్ఆర్ఎంవో వెంకటేశ్వరరావు, డిప్యూటీ సీఎస్ఆర్ఎంవో హేమనళిని, ఏడీ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

● కర్నూలు మెడికల్ కాలేజీలో ప్రిన్సిపాల్ పి.సుధాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● గాయత్రీ ఎస్టేట్స్‌లోని గీతాంజలి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో కరస్పాండెంట్ పెరుగు విజయవర్ధన్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ వసంత కుమారి పాల్గొన్నారు.

కర్నూలు(స్పోర్ట్స్): సెట్కూరు కార్యాలయంలో సీఈవో పీవీ రమణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సెట్కూరు మేనేజర్ జి.సత్యనారాయణ, సూపరింటెండెంట్ రాజేశ్వరి పాల్గొన్నారు.

● డాక్టర్స్ కాలనీలోని సంస్కృతి పార్కులో గణతంత్ర వేడుకలకు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కోడుమూరు: స్థానిక పంచాయతీ బోర్డు కార్యాలయంలో సర్పంచు భాగ్యరత్న అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి అజయ్‌బాస్కర్, పోలీసు స్టేషన్‌లో సీఐ మన్సూరుద్దీన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జయన్న జెండాను ఎగురవేశారు.

కోడుమూరు(రూరల్): గోరంట్ల గురుకుల పాఠశాలలో విద్యా ర్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు ప్రిన్సిపల్ షంషున్నీసా బహుమతులు అందజేశారు. అమడగుంట్లలో ఉన్నత పాఠశాల విద్యార్థి మహేష్ రాష్ట్ర స్థాయి క్రికెట్(అండర్-17)పోటీలో ప్రతిభ చూపడంతో ముఖ్య అతిథి క్రిష్ణారెడ్డి, హెచ్ ఎం అనంతయ్య చేతుల మీదుగా ప్రశం సాపత్రం, మెడల్ అందించారు.

సి.బెళగల్: మండల పరిషత్‌లో ఎంపీపీ బొంతల మునెప్ప, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ మన్మథవిజయ్ జెండాను ఎగురవేశారు.

ఓర్వకల్లు: ఓర్వకల్లు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివప్రసాద్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శివనాగప్రసాద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రాజారెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో సుధాకర్, హుశేనాపురం సచివాలయంలో సర్పంచ్ చంద్రగోవర్ధనమ్మ, గుట్టపాడు సర్పంచ్ మోహన్ రెడ్డి, పాలకొలను సర్పంచ్ చదువుల సుజాతమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

గూడూరు: గూడూరులోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ వెంకట రమణ జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..


కల్లూరు తహసీల్దార్ టీవీ రమేష్ ఆధ్వర్యంలో..


దేవదాయ ధర్మాదాయ శాఖ జిల్లా కార్యాలయంలో..


కోడుమూరులో..


సి.బెళగల్‌లో..


కేశవరెడ్డి విద్యాసంస్థలో..


వెంకట్రాదినగర్ శ్రీచైతన్య పాఠశాలలో..


గణతంత్ర వేడుకల్లో చిన్నారులు


స్వాతంత్ర్య సమరయోధుడు నారాయణరావు ఇంటి ముందు..


టీజీవీ కళాక్షేత్రం ఎదుట..


గుట్టపాడులో..


సెట్కూరు కార్యాలయంలో..


బొల్లవరంలో..


గూడూరులో..


ప్రసూన న్యాయ కళాశాలలో..


ప్రశంసాపత్రం అందజేస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్

తరిమికొడతారనే భయంతోనే కట్టుకథలు

నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్


మాట్లాడుతున్న మల్లెల రాజశేఖర్

ఓర్వకల్లు, జనవరి 26: వచ్చే ఎన్నికల్లో ఓటర్లు తరిమికొడతారనే భయంతోనే తాను తప్పుకుంటానంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతున్నారని నంద్యాల టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. శుక్రవారం మండలంలోని హుశేనాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2021లో వెంట్రుక కూడా పీకలేరన్న జగన్.. 2022లో తననే నమ్మండని అన్నారని, 2023లో మిమ్మల్నే నమ్ముకున్నా అని చెప్పారని, ఇప్పుడేమో 2024లో హ్యాపీగా దిగిపోతానంటున్నారని అన్నారు. అస్తవ్యస్తమైన పాలనపై ప్రజల్లో వస్తున్న తిరుగుబాటును ఊహించి తప్పుకుంటానని చెబుతున్నారని తెలిపారు. ఐదేళ్లుగా ప్రజాధనాన్ని దోచుకున్నారని, దాదాపు రూ.4 లక్షల కోట్లు వెనకేసుకున్నారని ఆరోపించారు. అప్పులు పుట్టకుంటే జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా రాష్ట్రంలో లేదని అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెట్టుబడి పెట్టేందుకు వచ్చిన పరిశ్రమల యాజ మాన్యాలపై బెదిరింపులకు దిగారన్నారు. కార్యక్రమంలో నాయకులు మహబూబ్ బాషా, కేవీ మధు, బజారు, వేణు, నాగరాజు, సుధాకర్, రామగోవిందు తదితరులు పాల్గొన్నారు.

విష్ణు సమక్షంలో టీడీపీలో చేరిక


కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

కర్నూలు(రూరల్), జనవరి 26: కోడుమూరు నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. సి.బెళగల్ మండలం ఈర్లదిన్నె, ముడుమాల గ్రామాలకు చెందిన ఎమ్మెల్యే డా.జె.సుధాకర్ వర్గీయులు దాదాపు 20 కుటుంబాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. ఈర్లదిన్నె చౌకదుకాణ డీలర్, వైసీపీ నాయకుడు శేషన్న నేతృత్వంలో మంగళవారం కర్నూలులోని టీడీపీ సీనియర్ నాయకుడు డి.విష్ణువర్ధన్‌రెడ్డి, నియోజకవర్గ యువ నాయకుడు బొగ్గుల దస్తగిరి సమక్షంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి విష్ణు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల విశ్వాసం వైసీపీ కోల్పోయిందన్నారు. ఆ పార్టీ నాయకుల పని తీరు నచ్చకనే తన సమక్షంలో టీడీపీలో చేరారన్నారు. త్వరలోనే 200 కుటుంబాలు టీడీపీలో చేరుతున్నట్లు పార్టీలో చేరిన ఈర్లదిన్నె రేషన్ డీలర్ శేషన్న, ముడుమాల ఆర్.పౌల్ తెలిపారు.

రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

అఖిలపక్ష రైతు సంఘాల అధ్వర్యంలో ట్రాక్టర్, బైక్ ర్యాలీ

కర్నూలు(న్యూసిటీ), జనవరి 26: రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, నరేంద్ర మోదీని ఇంటికి సాగనంపాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.రామచంద్రయ్య అన్నారు. కార్మిక సంఘాలు రైతు కిసాన్ మోర్చా సంయుక్త సంఘాల జాతీయ సమితి పిలుపు మేరకు శుక్రవారం సుందరయ్య కూడలి నుంచి రైతులు ట్రాక్టర్లతో, కార్మిక సంఘాలు ఆటోలు, స్కూటర్లతో కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించాయి. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ, కార్మిక సమస్యలను పరిష్కరిం చడంలో విఫలమయ్యారని విమర్శించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార సులు అమలు చేయాలని, విద్యుత్ సంస్కరణ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. రుణమాఫీ చట్టం చేయాలని, పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు కే.ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కే.జగన్నాథం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండీ అంజిబాబు, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి భాస్కర్, నాగేంద్రయ్య, పంపన్న గౌడు పాల్గొన్నారు.

మద్యం కేసులో ఇద్దరి అరెస్టు

కర్నూలు(అర్బన్), జనవరి 26: అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు సెబ్ సీఐ కేఆర్ రాజేంద్రప్రసాదు తెలిపారు. శుక్రవారం స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. దూపాడుకు చెందిన కమ్మరి ఈశ్వరమ్మ తెలంగాణకు చెందిన 20 మద్యం బాటిళ్లను తరలిస్తుండగా, లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఎరుకల శేఖర్ 16 బాటిళ్ల మద్యం తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు మారుతీ ప్రసాదు, నూర్జహాన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా

గణతంత్ర వేడుకలు

జిల్లాలో గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో వేడుకలను నిర్వహించారు. ప్రముఖులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. మహనీయుల ఆశయాలను కొనసాగిద్దామని వక్తలు పిలుపునిచ్చారు.

-ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్



కౌతాళంలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి




ఆదోని టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో...


హొళగుంద పోలీస్‌స్టేషన్‌లో జెండాకు వందనం చేస్తున్న పోలీసులు


మంత్రాలయం ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, అధికారులు


కౌతాళంలో విద్యార్థుల విన్యాసం


ఆస్పరి అంబేడ్కర్ కూడలిలో జెండాలతో విద్యార్థులు


తుగ్గలి: జొన్నగిరిలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం


ఎమ్మిగనూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో...


పత్తికొండలో టీడీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న నాయకులు


ఎమ్మిగనూరు: జవహర్ నవోదయ విద్యాలయంలో విద్యార్థుల విన్యాసాలు


ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో జెండా వందనం చేస్తున్న వైద్యాధికారి బాలాజీ, సిబ్బంది


ఆదోని అగ్రికల్చర్: ఆదోని ఆర్ట్స్ కళాశాలలో గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఎస్పీ శివనారాయణ స్వామి


ఆదోని మునిసిపల్ హైస్కూల్లో జెండాను ఎగరవేస్తున్న కమిషనర్ రఘునాథ్ రెడ్డి


మిల్లన్ గ్రామర్ హైస్కూల్లో


ఆదోనిరూరల్: గణతంత్ర వేడుకల్లో సబ్ కలెక్టర్ సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ


ఆదోని అక్షరశ్రీ పాఠశాలలో నృత్యాలు చేస్తున్న చిన్నారులు


ఆదోని ఆర్‌ఆర్ లేబర్ కాలనీ పాఠశాలలో మహనీయులకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


ఆదోని బీజేపీ కార్యాలయంలో...


పత్తికొండలో పోలీస్ వందనాన్ని స్వీకరిస్తున్న జడ్జి


గోనెగండ్ల ఎంపీడీవో కార్యాలయం ఎదుట జెండాను ఎగురవెస్తున్న ఎంపీపీ నసూరుద్దీన్


ఆదోనిఅగ్రికల్చర్: దేశనాయకుల వేషధారణలో చిన్నారి


పెద్దకడబూరు పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎస్ఐ మహేష్ కూమార్


దేవనకొండలో...


మద్దికెరలో..


ఆలూరు పోలీస్‌స్టేషన్‌లో జెండా ఎగురవేస్తున్న సీఐ వెంకటేశ్వర్లు,(ఎస్ఐ ఓబులేసు


పత్తికొండ సామూహిక జెండా వందనంలో సన్మానిస్తున్న దృశ్యం


వెల్దుర్తిలో...


ఆలూరు పంచాయతీ కార్యాలయంలో జెండా ఎగరవేస్తున్న సర్పంచ్ అరుణ దేవి


కోసిగి బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేస్తున్న నాయకులు, అధికారులు

రా.. కదలిరా..సభను విజయవంతం చేద్దాం


దేవనకొండ నాయకులతో మాట్లాడుతున్న కోట్ల సుజాతమ్మ

హొళగుంద/దేవనకొండ, ఆలూరు జనవరి 26 : టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పత్తికొండలో 28న నిర్వహించనున్న రా... కదలిరా... బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి కోట్ల సుజాతమ్మ శుక్రవారం అన్నారు. వారు మాట్లాడుతూ జగన్ ఎన్ని మంది ఎమ్మెల్యేలను మార్చినా టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ అబ్జర్వర్ రాయల్ మురళీమోహన్, మండల కన్వీనర్ తిప్పయ్య, చిన్నహ్యాట శేషగిరి, హెబ్బటం విష్ణువర్ధన్ రెడ్డి, దేవనకొండ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆలూరు : చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ ఇన్‌చార్జి కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో ఆయన మాట్లాడారు.

కోసిగి: పత్తికొండలో 28న చంద్రబాబు నాయుడు రా.. కదిలిరా జరిగే సభను జయప్రదం చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

ఎమ్మిగనూరు: చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొండయ్యచౌదరి అన్నారు. శుక్రవారం 22వార్డులో భవిష్యత్తు గార్యెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి టీడీపీ మెనిఫెస్టోల గురించి వివరించారు. ఆదివారం పత్తికొండకు చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిక


చంద్రబాబు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకుంటున్న చంద్రకాంత్ రెడ్డి

ఆదోని, జనవరి 26: అధికార వైసీపీకి చెందిన సీనియర్ నాయకుడు, ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు బసాపురం శ్రీకాంత్ రెడ్డి టీడీపీలో చేరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో పసుపు కండువా కప్పుకున్నారు.

టీడీపీతోనే బీసీల అభివృద్ధి: తిక్కారెడ్డి


మాట్లాడుతున్న తిక్కారెడ్డి

మంత్రాలయం, జనవరి 26: బీసీలకు అన్ని రకాలుగా అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి, జనసేన మంత్రాలయం ఇన్‌చార్జి, ఐక్య వాల్మీకి పోరాట కమిటి రాష్ట్ర అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ బి.లక్ష్మన్న, బూదూరు మల్లికార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం జయహో బీసీ సదస్సు తిక్కారెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో బీసీల అభివృద్ధి ఏమీ లేదన్నారు. మంత్రాలయంలో టీడీపీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. సమావేశంలో మండల కన్వీనర్ పన్నగ వెంకటేశ్, పూజారి వ్యాసరాజాచార్, గోపాల కృష్ణస్వామి, ఎ ల్లారెడ్డి, అశోక్ రెడ్డి, విజయరామిరెడ్డి, వగరూరు అబ్దుల్లా, పవన్ కుమార్ రెడ్డి, గోపాల్, కేశన్న, ఎస్పీ భాస్కర్ రెడ్డి, యేబు, చావిడి వెంకటేశ్, అమర్నాథ్ రెడ్డి, మేకల వెంకటేశ్, హనుమంతు, తిక్కస్వామి గౌడు, చంద్ర, జెట్టి వీరేష్; మజ్జిగ బొజ్జప్ప, సుజ్ఞానం, చిదానంద పాల్గొన్నారు.

వెల్దుర్తి: ఎన్నికల ముందు బీసీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చెప్పి, గెలిచిన తర్వాత బీసీలను నట్టేట ముంచారని బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు సత్రం రామకృష్ణ అన్నారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో 'జయహో బీసీ' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా బీసీల ఆశాజ్యోతి, సాంఘిక సంస్కర్త మహాత్మాజ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ బీసీ ద్రోహి జగన్‌ను వచ్చే ఎన్నికల్లో ఇంటికి పంపాలని అన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే నారాచంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగేశ్వరరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు జయరాముడు, మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, తెలుగుయువత అధ్యక్షులు సుధాకర్‌గౌడు, రామళ్ళకోట రామకృష్ణ ఆచారి పాల్గొన్నారు.

వైభవంగా ప్రభావళి మహోత్సవం

ఎమ్మిగనూరు, జనవరి 26: పట్టణంలో నీలకంఠేశ్వర స్వామి ప్రభావళి మహోత్సవాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఉత్సవమూర్తిని ప్రభావళి రథంలో ఆదిష్ఠించి ఆలయం నుంచి తేరుబజారు దగ్గర ఉన్న బసవేశ్వరస్వామి ఆలయం వరకు ఊరేగించారు. శనివారం రథోత్స వం అంగరంగ వైభవంగా జరగనుంది. ఏర్పాట్లను ఆలయ వంశపారం పర్య ధర్మకర్తలు ఎద్దులింటి మాచాని నీల మురళీధర్, మాచాని శివకుమార్, మున్సిపల్ కమీషనర్ గంగిరెడ్డిలు పరిశీలించారు.

విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్‌కు ప్రశంసా పత్రం


కలెక్టర్ నుంచి ప్రసాంశ పత్రం అందుకుంటున్న రాయచోటి స్వామి

గోనెగండ్ల, జనవరి 26: గోనెగండ్ల విద్యుత్ లైన్ ఇన్స్టక్టర్‌గా పని చేస్తున్న రాయచోటిస్వామి ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కర్నూలులో కలెక్టర్ సృజన రాయచోటి స్వామికి ప్రశంసా పత్రం అందజేశారు.